# ఆదిలాబాద్ వార్త

ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

సోమవారం 1, మే 2023 8 పేజీలు



## కానిస్టేబుల్ తుది రాత పరీక్ష పూర్తి

-పరీక్షకు 52 మంది అభ్యర్థులు గైర్హాజరు
-జిల్లా ఎస్పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి



పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి

2 లో..

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

ఆదివారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా కానిస్టేబుల్ తుది రాత పరీక్ష నిర్వహించడం జరిగింది.



2 లో..

## తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక రాష్ట్ర సచివాలయమే

- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- నాల్గవ అంతస్థులో తన ఛాంబర్‌లో ఫైల్‌పై సంతకం చేసిన మంత్రి అల్లోల

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీక డాక్టర్ బీఆర్ఎస్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని నాల్గవ అంతస్తులో గల తన ఛాంబర్‌లో తన సీట్లో ఆశీనులయ్యారు. మంత్రి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 4 జిల్లాలో గల 100 ఆలయాలకు దూపదీప నైవేద్య పథకం వర్తింపజేస్తూ ఫైల్‌పై సంతకం చేశారు.



## చారిత్రకమైన చైతన్య దినం

ప్రపంచ శ్రామిక దినం మేడే
-కార్మికుల హక్కుల చరిత్రలో ముఖ్యమైన రోజు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త :

యాంత్రిక యుగం రాకముందు మనిషి గంటల కొద్ది పని చేసేవాడు అదొక బానిస బతుకు. మనిసి తన విజ్ఞాన పరిశోధనల మూలంగా యంత్రాలను సృష్టించుకున్నాడు. యాంత్రిక యుగంలో క్యాపిటలిజం ఏ విధంగా పెరిగిందో అదే స్థాయిలో సామాజిక స్పృహ చైతన్యం కూడా పెరిగాయి, అందువల్లనే పనిగంటల పోరాటం వచ్చింది. మేడే ఒక చారిత్రాత్మకమైన చైతన్య దినం. ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకుంటున్న సమయంలో మేము మనుషలమే మా శక్తి కూడా పరిమితులు ఉంటాయి.ఈ చాకిరి మేము చేయలేము అని పినముల్లని వదిలేసి, ఎనిమిది గంటల పనిదినం కోసం పోరాటం చేసి, చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం, కార్మిక వర్గ పోరాటానికి నిదర్శనం.24 గంటలలో 8 గంల పని, ఎనిమిది గంటలు విశ్రాంతి, ఇంకా ఎనిమిది గంటలు వినోదం అన్నవి పోరాటం ద్వారా సాధించు కున్నారు.

వివరాలు 2 లో..

## హత్యా ఆత్మహత్యా... ?

అక్రమ సంబంధమే కారణమా..
అనుమానాస్పద స్థితిలో జంట మృతి



2 లో..

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త :

ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం సీతాగోంది గ్రామపంచాయతీ పరిధిలోని గర్గంపేట్ గ్రామ సమీప చేనులో రెండు మృతదేహాలను గమనించిన చేను యజమాని పోలీసులకు సమాచారం అందించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. యువతీ,యువకుని మృతదేహాలు స్థానికంగా సంచలనం రేపుతున్నాయి.

## ఉపాధిలో సౌకర్యాలు కరువు

నీడ కోసం కూలీల ఇబ్బందులు పట్టించుకోని అధికారులు

ఆదిలాబాద్, ప్రభాతవార్త: తలమడుగు, తాంసి, భీంపూర్, బేల మండలాల్లో ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కొనసాగుతున్నాయి. ఉపాధి హామీ పనుల వద్ద కూలీలకు కనీ సౌకర్యాలు లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఎండలు మండుతుండడంతో ఉపాధి హామీ కూలీలు పని చేయలేకపోతున్నారు.



వివరాలు 2 లో..

# ఉపాధిలో సౌకర్యాలు కరువు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

**మొదటిపేజి తరువాయి :** తలమడుగు, తాంసి, భీంపూర్, బేల మండలాల్లో ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కొనసాగుతున్నాయి. ఉపాధి హామీ పనుల వద్ద కూలీలకు కనీ సౌకర్యాలు లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఎండలు మండుతుండడంతో ఉపాధి హామీ కూలీలు పని చేయలేకపోతున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని కూలీల పరిస్థితి. ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పని దినంలో ప్రతి రోజు వెళ్తేనే పూట గడుస్తుంది. కానీ పని ప్రదేశంలో కూలీలకు నీడ లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలకు ఒక్కో గ్రూపుకు మూడు సంవత్సరాలకు ఒకసారి నీడ కోసం టెంటు, నీరు పంపిణీ చేయాల్సి ఉండగా నేటికి అందలేదు. ప్రథమ చికిత్స చేసేందుకు మెడికల్ కిట్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాల్సిన అధికారులు అంటిముట్టనట్లుగా వ్యవహరిస్తూ కూలీల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు



వ్యక్తమవుతున్నాయి. ఉపాధి హామీలో పని చేస్తున్న ప్రతి గ్రూపునకు ఒక టెంటుతో పాటు మెడికల్ కిట్ ఇవ్వాల్సి ఉండగా గత కొన్ని సంవత్సరాలుగా అందక పోవడంతో భయాందోళనలో పనులు చేస్తున్నారు. ఉపాధి పనులు చేసే ప్రదేశాల్లో ఎండను తట్టుకునేందుకు దూరంగా ఉండే చెట్ల నీడనుఆశ్రయిస్తున్నారు. పనుల సందర్భంగా నిలువ నీడ లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్న కూలీలు తమ వెంట తీసుకు వెళ్తున్న తువలతో తలపైన రక్షణ కల్పిస్తూ ఎండలోనే పనులు చేసుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉపాధి కూలీలను అదుకునేందుకు వారికి నీడ సౌకర్యం కల్పించేందుకు ప్రతి గ్రూపునకు టెంట్‌లతో పాటు మెడికల్ కిట్లను అందజేయాలని కోరుతున్నారు.

**నీడ లేక ఇబ్బందులు పడుతున్నాం...**

**- కెమ చంద్ర, ఉపాధిహామీ కూలీ**

రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి మాది. ప్రతి రోజు ఏదో పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తాం. ఉపాధి హామీ కూలీ పనులకు వెళ్తుంటే ఉదయం 8గంటల వరకే ఎండలు మండ డంతో నీడ లేక ఇబ్బందులు ఎదు ర్కొంటు న్నాం. ప్రతి గ్రూపునకు టెంట్ అందించాలి. గ్రూప్‌నకు మెడికల్ కిట్లు లేక పోవడంతో గాయాలైన ఇ బ్బ ం ద ుల ు



## హత్యా...
## ఆత్మహత్యా... ?

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం సీతాగోంది గ్రామపంచాయతీ పరిధిలోని గర్కంపేట్ గ్రామ సమీప చేనులో రెండు మృతదేహాలను గమనించిన చేను యజమాని పోలీసులకు సమాచారం అందించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. యువతీ,యువకుని మృతదేహాలు స్థానికంగా సంచలనం రేపుతున్నాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ ఉన్నతాధికారులకు తెలియజేయడంతో జిల్లా ఎస్పి ఉదయ్‌కుమార్‌రెడ్డి



,ఉట్నూర్ డీఎస్పి నాగేందర్, ఇచ్చోడ సీఐ ముదాషత్ నైలు, పలువురు ఎస్ఐలు అక్కడికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను పరిశీలించగా ఇరువురి తలలను తీవ్రంగా గాయపరిచి హత్య చేసినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. బీటి రోడ్డుపై నిలిచి ఉన్న స్కూటిని పరిశీలించినపోలీసులు దాని నెంబర్ ఆధారంగా వాకబ్ చేయగా మృతుడు జిల్లా కేంద్రంలోని భుక్తాపూర్‌కు చెందిన మొహమ్మద్ రహమాన్ (20)గా గుర్తించారు. కాగా మృతుడి శివానికి 32 అడుగుల దూరంలో పడి ఉన్న యువతి సుందరయ్యనగర్‌కు చెందిన వివాహిత సోంకాంబ్లే అశ్విని (28)గా గుర్తించారు. ప్రాథమికంగా సేకరించిన వివరాలతో ఇది హత్యగా భావించిన పోలీసులు క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ బృందాలు నేర స్థలాన్ని పరిశీలించాయి. అయితే వారు సేకరించిన ఆధారాలతో ఈ హత్యకు అక్రమ సంబంధం కారణమై ఉంటుందని నిర్ధారించారు.



ఈ కోణంలో దర్యాప్తు చేపట్టి వీలైనంత త్వరగా మిస్టరీని చేధిస్తామని డీఎస్పి నాగేందర్ తెలిపారు.

# చారిత్రకమైన చైతన్య దినం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :**యాంత్రిక యుగం రాకముందు మనిషి గంటల కొద్ది పని చేసేవాడు అదొక బానిస బతుకు. మనిసి తన విజ్ఞాన పరిశోధనల మూలంగా యంత్రాలను సృష్టించు కున్నాడు. యాంత్రిక యుగంలో క్యాపిటలిజం ఏ విధంగా పెరిగిందో అదే స్థాయిలో సామాజిక స్పృహ చైతన్యం కూడా పెరిగాయి, అందువల్లనే పనిగంటల పోరాటం వచ్చింది. మేడే ఒక చారిత్రాత్మకమైన చైతన్య దినం. ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకుంటున్న సమయంలో మేము మనుషలమే మా శక్తి కూడా పరిమితులు ఉంటాయి. ఈ చాకిరి మేము చేయలేము అని పినముల్లని వదిలేసి, ఎనిమిది గంటల పనిదినం కోసం పోరాటం చేసి, చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం, కార్మిక వర్గ పోరాటానికి నిదర్శనం.24 గంటలలో 8 గంల పని, ఎనిమిది గంటలు విశ్రాంతి, ఇంకా ఎనిమిది గంటలు వినోదం అన్నవి పోరాటం ద్వారా సాధించు కున్నారు. 1923లో మొదటిసారిగా భారతదేశంలో మేడేను పాటించడం జరిగింది.




1920లో ట్రెడ్ యూనియన్ ఏర్పడడం మూలంగా అప్పటి నుంచే కార్మిక వర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. 1985 తర్వాత చోటు చేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసఘటిత కార్మిక వర్గాల, కార్మిక చట్టాలు అమలుగు నోచుకోవడం లేదు. ప్రపంచీకరణ వలన 100 సంవత్సరాల క్రితం సాధించిన కనీస డిమాండ్లు కూడా ఈనాడు అమలుకు నోచుకోవడం లేదు. అందుకే ఈ రోజును సంస్మరణ దినంగా, కార్మికుల హక్కుల దినంగా జరుపుకుంటారు. భారతదేశంలో ఈ రోజు సెలవు దినం కార్మికులంతా ఐక్యత సాధించడం కోసం, ఈ రోజు సమావేశాలు ఏర్పాటు చేసుకు భవిష్యత్తు ప్రణాళికల కోసం హక్కులు సాధించడం కోసం చర్చించుకుంటారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక రాష్ట్ర సచివాలయమే

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



**మొదటిపేజి తరువాయి :** తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీక డాక్టర్ బీఆర్ఎస్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని నాల్గవ అంతస్తులో గల తన ఛాంబర్‌లో తన సీట్లో ఆశీనులయ్యారు. మంత్రి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 4 జిల్లాలో గల 100 ఆలయాలకు దూపదీప నైవేద్య పథకం వర్తింపజేస్తూ ఫైల్‌పై సంతకం చేశారు. భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రధాన దేవాలయాల్లో మిల్లెట్ ప్రసాదాన్ని అందుబాటులోకి తెచ్చే ఫైల్‌పై సంతకం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై రాజధాని నడిబొడ్డున మరో అద్భుత దృశ్యాన్ని ఆవిష్కరించుకుంటున్న మధుర ఘట్టంలో తాను భాగస్వామ్యం కావడం తనకెంతో గర్వకారణంగా ఉందన్నారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా, పరిపాలనా సౌదాన్ని ఠీవిగా, రాజసం ఉట్టిపడేలా నిర్మించారని అభివర్ణించారు. ఈ శుభసందర్భంగా యావత్ తెలంగాణ ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నిర్మాణంలో భాగస్వాములైన ప్రతీ ఒక్కరిని మంత్రి అభినందించారు. అంతకుముందు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి వేద మంత్రోచ్చరణల మధ్య పూర్ణకుంభ స్వాగతం పలికారు.

## కానిస్టేబుల్ తుది రాత పరీక్ష పూర్తి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** ఆదివారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా కానిస్టేబుల్




తుది రాత పరీక్ష నిర్వహించడం జరిగింది. ఆదిలాబాద్ పట్టణంలోని 12 పరీక్ష కేంద్రాలలో 4820 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాలసి ఉండగా, 4768 మంది అభ్యర్థులు హాజరైనారు. 52 మంది అభ్యర్దులు గైర్హాజరయ్యారు. పరాకు 99శాతం విద్యార్థులు హాజరయ్యారని జిల్లా ఎస్పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉదయం అకాల వర్షంతో ఇబ్బంది పడుతున్న విద్యార్థిని, విద్యార్థులు ఎస్.పి సమయాలోచిత నిర్ణయం వల్ల సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోగలిగారు. ప్రత్యేకంగా పోలీసు వాహనాలలో పరీక్షా కేంద్రాల వద్ద విడిచిపెట్టడం జరిగింది. అదేవిధంగా జిల్లా ఎస్పి స్వయంగా పరీక్షా కేంద్రాలను సందర్శించి, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో పరిసర ప్రాంతాలకు ఇతరులను అనుమతించకూడదని, సిబ్బందికి తగు సూచనలు చేశారు. అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉండా విజయవంతంగా పరీక్ష పూర్తి అయ్యేవిధంగా కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఎస్పి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పిలు ఎస్ శ్రీనివాస రావు, సి. సమయ్ జాన్ రావు, డిఎస్పిలు వి.ఉమేందర్, ఉమామహేశ్వర రావు, పోతారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సచివాలయంలోని తన
# చాంబర్లో ప్రత్యేక పూజలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

**మొదటిపేజి తరువాయి :**నూతన సచివాలయం ఛాంబర్‌లో ఎస్సీ అభివృద్ధి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పూజలు వేదమంత్రోచ్చరణలు నిర్వహించి మంత్రి కొప్పులను ఆశీర్వదించిన అర్చకులు,ఎస్సీ సబ్ ప్లాన్ ఫైల్‌పై మొదటి సంతకం చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్.రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ నూతన సచివాలయంలో తన ఛాంబర్‌లో సతీమణి స్నేహలత,కూతురు నందిని,అల్లుడు అనిల్ కుమార్,మనవడు భవానీ నిశ్చల్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జగిత్యాల జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,ఎంపి వెంకటేష్‌నేత,ఎమ్మెల్సీ ఎల్.రమణ,పెద్దపెల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధుకర్,రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా, ఉమ్మడి కరీంనగర్ డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,రామగుండం మేయర్ అనిల్,జగిత్యాల పెద్దపల్లి జిల్లాల గ్రంథాలయ సంస్థల చైర్మన్లు చంద్రశేఖర్‌గౌడ్,రఘువీర్‌సింగ్,రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు ఒరుగంటి రమణరావు,జెడ్పిటిసిలు బాధినేని రాజేంధర్,



రాజేంధర్‌రావు,ధర్మారం మండలం నందిమేడారం ప్యాక్స్ చైర్మన్ బలరాం,జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ మకరంద్,ఎస్సీ అభివృద్ధి ,మైనార్టీ, దివ్యాంగుల శాఖ అధికారులు, సిబ్బంది,జగిత్యాల,పెద్దపల్లి జిల్లాలకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక రాష్ట్ర సచివాలయమే

**- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**

**- నాల్గవ అంతస్థులో తన ఛాంబర్‌లో ఫైల్‌పై సంతకం చేసిన మంత్రి అల్లోల**





నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీక డాక్టర్ బీఆర్ఎస్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని నాల్గవ అంతస్తులో గల తన ఛాంబర్‌లో తన సీట్లో ఆశీనులయ్యారు. మంత్రి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 4 జిల్లాలో గల 100 ఆలయాలకు దూపదీప నైవేద్య పథకం వర్తింపజేస్తూ ఫైల్‌పై సంతకం చేశారు. భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రధాన దేవాలయాల్లో మిల్లెట్ ప్రసాదాన్ని అందుబాటులోకి తెచ్చే ఫైల్‌పై సంతకం చేశారు. అనతంరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై రాజధాని నడిబొడ్డున మరో అద్భుత దృశ్యాన్ని ఆవిష్కరించుకుంటున్న మధుర ఘట్టంలో తాను భాగస్వామ్యం కావడం తనకెంతో గర్వకారణంగా ఉందన్నారు. తెంలగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా, పరిపాలనా సౌదాన్ని ఠీవిగా, రాజసం ఉట్టిపడేలా నిర్మించారని అభివర్ణించారు. ఈ శుభసందర్భంగా యావత్ తెలంగాణ ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నిర్మాణంలో భాగస్వాములైన ప్రతీ ఒక్కరిని మంత్రి అభినందించారు. అంతకుముందు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి వేద మంత్రోచ్ఛరణల మధ్య పూర్ణకుంభ స్వాగతం పలికారు.

## ఆదిలాబాద్ ప్లాట్‌ఫామ్‌ను మార్చాలని వినతి



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : నిర్మల్ ఆర్టీసీ బస్టాండ్‌లోని ఆదిలాబాద్ ప్లాట్ ఫామ్ వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పట్టణ సీఐ మల్లేష్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్సై దేవేందర్ సిబ్బందితో కలిసి ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై దేవేందర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ ప్లాట్‌ఫామ్‌లపైకి వచ్చే బస్సులు రోడ్డుపైనే నిలుపడంతో ఇతర బస్సులు రావడానికి ట్రాఫిక్ జామ్ అవుతుందని, అలాగే ఆటో వాలాలు బస్సులు నిలిపే స్థలానికి రాకుండా అడ్డుకట్ట వేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, ఆర్టీసీ కంట్రోలర్, సిబ్బంది ఉన్నారు.

## సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



ఖానాపూర్, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన నూతన సచివాలయ ప్రారంభోత్సవ వేడుకల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ పాల్గొన్నారు. ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## నిజాయితీ చాటుకున్న హోం గార్డులు



ముధోల్, ప్రభాతవార్త : బాసర అమ్మవారి దర్శనానికి హైదరాబాద్ ఉప్పల్‌కు చెందిన సునీత దంపతులు ఆదివారం సాయంత్రం ఆలయంలో హ్యాండ్ బ్యాగ్ మర్చిపోయారు. గమనించిన హోంగార్డులు శ్రీనివాస్, గోపాల్ బ్యాగును భద్రపరిచి ఆలయ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఆలయంలో మైకులో అనౌన్స్‌మెంట్ చేయించి హ్యాండ్ బ్యాగ్‌ను భక్తురాలికి అందజేశారు. ఇందులో బంగారు కమ్మలు, మొబైల్, నగదు ఉన్నాయి. నిజాయితీ చాటుకున్న హోమ్‌గార్డులను భక్తులు, ఆలయ అధికారులు అభినందించారు.

## జర్నలిస్టుపై దాడిచేసిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలి

ఖానాపూర్, ప్రభాతవార్త : ఖానాపూర్ పట్టణంలో రిపోర్టర్‌గా పనిచేస్తున్న రాసమల్ల భాస్కర్‌పై దాడిచేసిన ఇక్బాల్‌పూర్ అధికార పార్టీ సర్పంచ్ అయిన గుగ్లావత్ లక్ష్మణ్‌పై చర్యలు తీసుకోవాలని, బీఆర్ఎస్ పార్టీ నుంచి తొలగించాలని గిరిజన శక్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాణావత్ సిద్దార్థ నాయక్, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు సునారికారి రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. నిజాన్ని నిర్భయంగా రాసే విలేకరుల పైన దాడిచేసిన వారిని శిక్షించి వెంటనే విధుల నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : నిర్మల్ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ట్రాఫిక్ ఎస్సై దేవేందర్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బందితో కలిసి ఆదివారం రోజు వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో 35 ఆటోలకు సంబంధించిన, పెండింగ్‌లో ఉన్న రూ.26500 చలాన్‌లను వాహనదారులతో ఆన్‌లైన్‌లో కట్టించారు. అలాగే రాంగ్‌రూట్‌లో వెళ్తున్న వాహనాలకు ఫైన్‌లు వేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై దేవేందర్ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నియమనిబంధనలను ప్రతీ ఒక్కరూ విధిగా పాటించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలను నడుపవద్దని, వాహనాలను అతివేగంతో నడుపవద్దని, అతివేగం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. వాహనానికి సంబంధించిన అన్ని దృవపత్రాలను తమవెంట ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఎస్సై వెంట ట్రాఫిక్ సిబ్బంది అసి, వర్మ, ఫిరోజ్, నవీన్‌సింగ్, కబీర్‌లు ఉన్నారు.

## బాసర అమ్మవారిని సన్నిధిలో ముధోల్ సీఐ పూజలు



ముధోల్, ప్రభాతవార్త : బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారిని ఆదివారం రోజు ముధోల్ సీఐ వినోద్‌రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఆలయంలో చండీహోమం నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అర్చకులు సీఐ దంపతులను శాలువతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఇందులో ఆలయ ప్రధాన అర్చకుడు సంజీవ్‌పూజారి, ఇతర వేద పండితులు ఉన్నారు.

# నిర్మల్ వార్త



## బాసర ట్రిపుల్ ఐటీలో సేవ్ వాటర్ ర్యాలీ



ముధోల్, ప్రభాతవార్త : బాసర ట్రిపుల్ ఐటీలో మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో సేవ్ వాటర్ అనే నినాదంతో ఆదివారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని యూనివర్సిటి డైరెక్టర్ ప్రొఫెసర్ సతీష్ కుమార్ జెండా ఊపీ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు నీటి యొక్క ప్రాథమిక ఉపయోగం గురించి వివరించారు. వీటిని వృదా చేయకుండా పొదుపు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అడెల్లి పోచమ్మను దర్శించుకున్న మహేశ్వర్‌రెడ్డి



నిర్మల్ జిల్లా ప్రతినిధి/సారంగాపూర్, ప్రభాతవార్త : నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో ప్రసిద్దిచెందిన అడెల్లి శ్రీ మహాపోచమ్మ అమ్మవారిని ఆదివారం రోజు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన మహేశ్వర్‌రెడ్డికి ఆలయ పూజారులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. మహేశ్వర్‌రెడ్డి చేత ఆలయ పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించపచేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కంట్రోలర్



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : నిర్మల్ ఆర్టీసీ బస్టాండ్‌లో ట్రాఫిక్ కంట్రోలర్ శ్యామ్ సుందర్ ట్రాఫిక్‌ను పర్యవేక్షిస్తూ అన్ని ప్లాట్‌ఫామ్‌లలో ఉన్న ప్రయాణికులు ఎక్కడికి వెళ్లాలో కనుక్కుంటు ఉన్నారు. అదే సమయంలో భైంసా ప్లాట్‌ఫామ్ వద్ద ప్రయాణీకుల కొరకు వేసిన కుర్చీలో ఎవరో ఫోన్‌పెట్టి వెళ్లిపోయారు. ఒక గంట తర్వాత ఆ ఫోన్‌కు ఫోన్ వచ్చింది. సార్ మా ఫోన్ పోయిందని, మీ ఫోన్ మాకు దొరికింది మేము నిర్మల్ బస్టాండ్ నుంచి మాట్లాడుతున్నాము వచ్చి మీ ఫోన్‌ను తీసుకువెళ్లండి అని శ్యామ్‌సుందర్ సదరు ప్రయాణీకురాలు యామినితో అన్నారు. భైంసా నుంచి అదే బస్సులో వచ్చి అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్ చేతుల మీదుగా ఫోన్ తీసుకున్నారు. ఆర్టీసీవారిని సదరు ప్రయాణీకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో టిఐ 2 జి.ఎస్ నారాయణ, ఆన్ డ్యూటీ కంట్రోలర్ శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

# కాసిపేట మండలంలో 13వ రోజు కొనసాగుతున్న ప్రజా పోరు యాత్ర

**-ప్రజా పోరు యాత్ర ప్రారంభించిన కలవేణ శంకర్, వాసిరెడ్డి సీతారామయ్య**

బెల్లంపల్లి, ప్రభాతవార్త





ప్రజాపోరు యాత్రకు బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ నేతృత్వంలో 13వ రోజు కొనసాగుతుంది. వీరితో పాటు ప్రజాపోరు యాత్ర దళసభ్యులు దాగం మల్లేష్, దాడి గట్టయ్య, జాడి పోశం, దుర్గం సుధాకర్ వీరి ఆధ్వర్యంలో ప్రజాపోరు యాత్ర కొనసాగుతుంది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణ శంకర్, ఎస్.సి.డబ్ల్యూ.యూ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కొరకు సిపిఐ చేస్తున్న ప్రజాపోరు యాత్రను ప్రజులు ఆదరించాలని కొరారు. దేశంలో బిజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానలపై ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న, సింగరేణి ప్రవైటికరణ చేస్తున్న బిజేపికి వ్యతిరేకంగా ప్రజాపోరు యాత్రను జయప్రదం చేయాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలి, బెల్లంపల్లి నియోజకవర్గంలో ప్రతి ఇంటికి గోదావరి నీరు అందించాలి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి, ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలి, అర్హులైన వారందరికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ, మేకల దాసు, జొగుల మల్లయ్య, జిల్లా ఆకర్యవర్గ సభ్యులు మామిడాల రాజేశం, లింగం రవి, మిట్టపల్లి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు, పార్టీ ప్రజాసంఘాల నాయకులు, ప్రజానాట్య మండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 330వ ఆరాధనా మహోత్సవం

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి పట్టణంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహేంద్ర స్వామి 330వ ఆరాధన మహోత్సవాన్ని మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మం అభిషేకం, పూజ కార్యక్రమాన్ని కస్తూరి స్వప్న-శ్రీకాంత్, కస్తూరి మీనా-శ్రీనాథ్ దంపతుల చేతుల మీదుగా ఆలయ అర్చకులు భీమోజు కుశకుమార్ నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షులు కస్తూరి నరసింహ చారి, ముత్తోజు రాజు, కటుకోజ్వల వేణు, వలబోజు రాజయ్య, గొల్లపెల్లి బ్రహ్మాచారి, కొండపాక శ్రీనివాస్, కస్తూరి మల్లాచారి, నర్సింగోజు చంద్రమౌళి, అబ్బోజు నాగరాజు కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం

**-మాజీ ఎమ్మెల్సీ, ఎఐసిసి సభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు**

**-అంబలి పంపిణి కేంద్రాలు ప్రారంభం**

నస్పూర్, ప్రభాతవార్త



రాజకీయాలకు అతీతంగా కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని మాజీ ఎమ్మెల్సీ,ఏఐసిసి సభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ స్పష్టం చేశారు. ఆదివారం కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజల వేసవి తాపం తీర్చేందుకు మంచిర్యాల ఐబి చౌరస్తా, ఆర్టీసి బస్టాండ్ ముందు నస్పూర్ పట్టణంలో సిసిసి కార్నర్, శ్రీరాంపూర్ బస్టాండ్ వద్ద అంబలి పంపిణి కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి పంపిణి కేంద్రాలలో అంబలితో పాటు ఇంట్లో తయారు చేసిన మామిడి కాయ పచ్చడి పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. వేసవిలో అంబలి తాగడం వల్ల ఎంతో ఉపశమనం కలుగుతుందని వారు తెలిపారు. నిరంతరం ప్రజలకు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తునే ఉంటామని, పబ్లిసిటి కోసం మాత్రం పరితపించమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రిలో ఘనంగా ప్రపంచ నృత్య దినోత్సవ వేడుకలు

బెల్లంపల్లి, ప్రభాతవార్త



ప్రపంచ నృత్య దినోత్సవం వేడుకలు డాన్స్ మాస్టర్ సునార్కర్ రాంబాబు ఆధ్వర్యంలో మందమర్రి మార్కెట్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దుర్గం రాజేష్ అకాడమి గౌరవ సలహాదారులు, దుర్గం పోషం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మందమర్రి మార్కెట్ వ్యాపారుస్తుల సంఘం తమ్మిశెట్టి విజయ్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నృత్యం శరీరానికి, మానసిక ఉల్లాసం ఇస్తుంది అని నృత్యం వలన అనేక ఆరోగ్య లాభాలు ఉన్నాయని అన్నారు. అనంతరం అకాడమి సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి నృత్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నృత్య దినోత్సవం సందర్భంగా తంగేళ్ళపల్లి రాజన్న నిరుపేద ఆటో డ్రైవర్ పక్షవాతంతో బాధపడుతున్న అతనికి ఎస్.ఆర్.ఎమ్ ఫిజియోథెరపీ క్లినిక్ ద్వారా ఉచిత ఫిజియోథేరపి ఏర్పాటు చేశారు. వారి కుటుంబానికి 25కిలోల రైస్ బ్యాగ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ సలహాదారులు గుడికందుల రమేష్, ఉపాధ్యక్షులు ముడారపు శేఖర్, ఆకారం శిరిష్, ఇంచార్జి కొమ్ము అనిల్, అసిస్టెంట్ మాస్టర్ దుర్గప్రసాద్, సాయి, వెంకటేష్, యువరాజ్, విశ్వనాథ్, సోదారి తిరుపతి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నాతరీ స్వామి సహాయ సహకారాలతో బెల్లంపల్లి తిలక్ వాకర్స్ ఆధ్వర్యంలో స్థానిక కొంట చౌరస్తా వద్ద అల్పాహారం పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా అల్పాహారం పంపిణి చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇలా నన్ను భాగస్వామ్యం చేసిన తిలక్ వాకర్ అసోసియేషన్‌కి కృతజ్ఞతలు తెలిపిన బెల్లంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్‌నాయకులు నాతరీ స్వామి. ఈ కార్యక్రమంలో తిలక్ వాకర్ అసోసియేషన్ సభ్యులు ప్రధాన కార్యదర్శి నగేష్ కుమార్, ఉపాధ్యక్షులు రంగ రామన్న, సభ్యులు గంట శ్రీనివాస్, రాజేశం, ఘన్ శ్యామ్, వెంకటరాజం, నాగుల లింగయ్య, సత్యం, కనకయ్య, కాంగ్రెస్ నాయకులు బండి లక్ష్మణ్, కనుకుంట్ల రాజేష్, సమ్మిరెడ్డి, రాజేష్, వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

# పదవీ విరమణ పొందుతున్న ఏ.ఎస్.ఓ.కు ఘనంగా వీడ్కోలు సభ

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి ఏరియా ఏఎస్‌వో బండారి ఓదేలు పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా సిఎంవోఏఐ అధికారుల సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మందమర్రి ఏరియా జియం జి.మోహన్ రెడ్డి, బెల్లంపల్లి ఏరియా సేఫ్టి జియం జాన్ ఆనంద్, సిఎంవోఏఐ సంఘం సెక్రటరి పైడి ఈశ్వర్, మందమర్రి ఏరియా ఉన్నత అధికారులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మందమర్రి జియం మాట్లాడుతూ మందమర్రి ఏరియాకు ఏఎస్‌వోగా ఓదేలు ఎనలేని కృషి చేశాడని అతని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా ఉన్నతాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి కన్యక పరమేశ్వరి జయంతి వేడుకలు

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సూపర్ బజార్ ఏరియాలోగల వాసవి కన్యక పరమేశ్వరి దేవి ఆలయం కోసం ఏర్పాటు చేసిన స్థలంలో దేవి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం వాసవి కన్యకపరమేశ్వరి దేవి భక్తితో పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులందరు ఊరేంగిపు సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లబ్దుల్ అజీజ్, సమన్వయకర్త గాండ్ల సమ్మయ్య, మాజీ జెడ్పీటీసి కోఆప్షన్ సభ్యులు సుదర్శన్‌గౌడ్, మందమర్రి మండల ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ శ్రీనివాస్, ఎల్లంకి సత్తయ్య, ఎల్లంకి భీమయ్య, సంఘసభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి అభిమానాన్ని చాటుకున్నారు

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త




ఇంటర్నేషనల్ దళిత నెట్‌వర్క్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్ర బుద్ధవనం చైర్మన్ మల్లెపలి లక్ష్మయ్య ఆదేశాల మేరకు పట్టణంలోని జర్నలిస్టులు ఆదివారం ఏరియా హాస్పిటల్‌లోని బాబా సాహెబ్ అంబెద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సభ్యుడు కలవేణ శంకర్ మాట్లాడుతూ తెలంగాణ సచివాలయానికి డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్ పేరు నామకరణం చేయడం అభినందనియమని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఇంటర్‌నేషనల్ దళిత జర్నలిస్టుల నెట్‌వర్క్ సభ్యుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా అంబెద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 03 ప్రకారమే తెలంగాణ ఏర్పడిందని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి అంబెద్కర్ పేరు పెట్టి అభిమానాన్ని చాటుకున్నారని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సభ్యులు సుభాష్, గౌతమ్, నరేష్, సదానందం, శ్రీనాథ్ పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్‌లో ఘనంగా వాసవిమాత జయంతి వేడుకలు

కాగజ్‌నగర్ టౌన్,ప్రభాతవార్త :





వాసవిమాత జయంతి సందర్భంగా పట్టణంలోని ఇందిరా మార్కెట్‌లో గల కన్యాకా పరమేశ్వరి ఆలయంలో జయంతి వేడుకలను ఘనంగా ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో నిర్వహించారు .ముందుగా ఉదయం 5 గంటలకు మందిరంలోని మూల విరాట్ వద్ద వేద పండితులు అయిన బాచంపల్లి కమలాకర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యక పూజలు నిర్వహించారు. అనంతరం మందిరంలో ప్రత్యేక హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపంలో భోజనాలు నిర్వహించారు. మ్మవారి జయంతి సందర్భంగా 108 వెదురు బుట్టలలో లక్ష పూలను శ్రీరామ్‌నగర్ కాలనీలో గల రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన కాసనగొట్టు సంతోష్ ఇంటి వద్ద నుండి మహిళలు మరియు యువకులు ర్యాలీగా బయలుదేరి పట్టణంలోని ప్రధాన వీధుల గుండ జై జై మాత, వాసవి మాత అంటూ నినాదాలు చేస్తూ గుడి వద్దకు చేరుకున్నారు. ఈ ర్యాలీలో మహిళలు ప్రత్యేక దుస్తుల్లో పాల్గొన్నారు. మందిరంలో గల అమ్మవారి విగ్రహం వద్ద పూజారుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తెప్పించిన పూలతో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం పట్టణ ప్రజలకు అల్పాహార కార్యక్రమాన్ని నిర్వహించారు. వాసవి మాజ జయంతి కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, మహిళా సంఘం, ఆర్యవైశ్య బాలల సంఘం ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :





ప్రతీ ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతంలోనే ఉంటాయి.. తను చదువుకునే రోజులు..చేసే అల్లరి... వారితో కలిసి ఆడిన ఆటలు...అవన్నీ ఓ మధురమైన క్షణాల.. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ 25 సంవత్సరాల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు. ఆదివారం కాగజ్‌నగర్ పట్టణంలోని బాలభారతి ఉన్నత పాఠశాలలో 1996-97 పదో తరగతి పూర్వ విద్యార్థులు స్థానిక వాసవి గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఘనంగా నిర్వహించారు. 25 సంవత్సరాల తర్వాత వారి వారి కుటుంబాలతో కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారి జీవితంలో సాధించిన విజయాలను, కష్టాల గురించి చర్చించుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు కటుకం మధూకర్, వినోద్, తిరుపతయ్య, గోపాలచారి, సీహెచ్ ప్రసాద్, శంకరమ్మ, జానీ, ఓం ప్రకాష్, వెంకటేశ్వరస్వామి, కేశవ్, విజయలక్ష్మి, స్వర్ణలత, జావీద్, రవీందర్, ఎనంటి భిక్షపతి, కరెస్పాండెంట్ ఖాజా వసీముద్దీన్‌లను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# 100వ మన్‌కి బాత్ ప్రజలతో కలిసి వీక్షించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :



కుమ్రం భీం జిల్లా కాగజ్‌నగర్ పట్టణం అంబేద్కర్ చౌక్ నందు భారత ప్రధాని నరేంద్ర మోడీ 100వ మన్‌కి బాత్ సందర్భంగా ఎల్‌ఈడి వాల్ ద్వారా ప్రజలతో కలిసి ప్రజలతో కలిసి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మన్‌బాత్ వీక్షించి మజ్జిగ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దోని శ్రీశైలం, పట్టణ ప్రధాన కార్యదర్శి చేరేలా శ్రీనివాస్, సిర్పూర్ అసెంబ్లీ కన్వీనర్ వీరభద్ర చారి, జిల్లా ఉపాధ్యాక్షులు ముత్తు అశోక్, జిల్లా కోశాధికారి అరుణ్‌లోయా, ఓబీసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్,రమేష్, రాజేందర్, శ్యామ్‌రావు, శ్రీనివాస్, రమేష్, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాక్టికల్ లెర్నింగ్ సమ్మర్ క్యాంపు ప్రారంభం

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :





కాగజ్‌నగర్ పట్టణంలోని బాలాజీ నగర్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన ది వరల్డ్ ఆఫ్ ప్రాక్టికల్ సమ్మర్ క్యాంపును ఆదివారం కాగజ్‌నగర్ ఎంఈఓ భిక్షపతి రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ వేసవి సెలవులలో పిల్లలకు ప్రాక్టికల్ లెర్నింగ్ సమ్మర్ క్యాంపు ఒక మంచి అవకాశమని సైన్స్, కెమిస్ట్రీ ,ఎలక్ట్రానిక్స్ పరికరాలపై మంచి పట్టు సాధించవచ్చని అన్నారు. సర్వ ల్యాబ్ నిర్వాహకులు మోరెం సాయికృష్ణ మాట్లాడుతూ ఈ క్యాంపులో ముఖ్యంగా బడీడు పిల్లలకు 7 నుండి 15 సంవత్సరాల పిల్లలకు ఫన్‌సైన్స్, గ్రాఫిక్ డిజైనింగ్, క్విల్లింగ్, ఆర్ట్స్ అండ్ పేపర్ క్రాపింగ్ , పేపర్ సర్క్యూట్స్, రోబోటిక్స్, హోమ్ ఆటోమేషన్, రాకెట్ సైన్స, ఇండోర్ గేమ్స్, క్రేజీ కెమిస్ట్రీలపై పిల్లలకు ప్రాక్టికల్స్ ద్వారా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ఎంఈఓని శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రాక్టికల్ క్యాంపులో పిల్లలను చేర్పించదలచిన వారు సెల్ నెం. 8639683212ను సంప్రదించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్, పద్మశాలీ సంఘం రాష్ట్ర నాయకులు నల్ల కనకయ్య, మోరెం సంపత్, తదితరులు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## జిల్లాలో 30 పోలీస్ యాక్ట్

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా ప్రశాంతతను పెంపొందించేందుకు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పి సురేష్‌కుబార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోలీస్ యాక్ట్ మే 31 వరకు జిల్లా అంతటా ఉంటుందన్నారు. 30 పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజన్ పోలీస్ అధికారి, పోలీస్ ఉన్నత అధికారుల నుండి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగ్, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదన్నారు. ఈ పోలీస్ యాక్ట్‌ను ఎరవైనా ఉల్లంఘించిన శిక్షార్హులు అవుతారని ఎస్పి పేర్కొన్నారు.

## మిషన్ భగీరథ నీటి సరఫరా నిలివేత

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :

కుమ్రం భీం ప్రాజెక్ట్ నీటి శుద్ధి కేంద్రం వద్ద మెయింటెనెన్స్ పనిలో భాగంగా బెల్లంపల్లి, కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాలకు మిషన్ భగీరథ నీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేసినట్లు డీఈ ఇర్ఫాన్ అహ్మద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కెవి కేబుల్, ఇంటెక్ వెల్‌లో మరమ్మతులు జరుగుతున్న దృష్ట్యా నీటి సరఫరా తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలిపారు. మరమ్మత్తులు పూర్తి చేసిన వెంటనే యధావిధిగా నీటి సరఫరాను చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఈనెల 10లోగా పరీక్షలు ఫీజు చెల్లించాలి

కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటిలో డిగ్రీలో అడ్మిషన్ తీసుకున్న రెగ్యూలర్ 1,2,3వ సంవత్సరం విద్యార్థులు సెమిస్టర్ -6 పరీక్షలకు సంబంధించిన ఫీజును ఈనెల మే 10వ తేదీలోగా చెల్లించాలని కోఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదే విధంగా సెమిస్టర్-4,2 పరీక్షలకు సంబంధించిన పరీక్ష ఫీజును ఈనెల 12లోగా చెల్లించాలని తెలిపారు. టీఎస్ ఆన్‌లైన్, ఏపీ ఆన్‌లైన్, డెబిట్ కార్డు/క్రెడిట్ కార్డుల ద్వారా ఫీజు చెల్లించవచ్చని, సైన్ విద్యార్థులు అదనంగా ప్రాక్టిక్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని విద్యార్థులు గమనించి గడువులోగా పరీక్ష ఫీజు చెల్లించాలని అన్నారు. ఇరత వివరాలకు సెల్ నెంబర్ 9866398678ను సంప్రదించాలని సూచించారు.

## ఈనెల 10లోగా పరీక్షలు ఫీజు చెల్లించాలి

కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటిలో డిగ్రీలో అడ్మిషన్ తీసుకున్న రెగ్యూలర్ 1,2,3వ సంవత్సరం విద్యార్థులు సెమిస్టర్ -6 పరీక్షలకు సంబంధించిన ఫీజును ఈనెల మే 10వ తేదీలోగా చెల్లించాలని కోఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదే విధంగా సెమిస్టర్-4,2 పరీక్షలకు సంబంధించిన పరీక్ష ఫీజును ఈనెల 12లోగా చెల్లించాలని తెలిపారు. టీఎస్ ఆన్‌లైన్, ఏపీ ఆన్‌లైన్, డెబిట్ కార్డు/క్రెడిట్ కార్డుల ద్వారా ఫీజు చెల్లించవచ్చని, సైన్ విద్యార్థులు అదనంగా ప్రాక్టిక్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని విద్యార్థులు గమనించి గడువులోగా పరీక్ష ఫీజు చెల్లించాలని అన్నారు. ఇరత వివరాలకు సెల్ నెంబర్ 9866398678ను సంప్రదించాలని సూచించారు.

## మేడే వేడుకలను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.




తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో నేడు గోదావరిఖని మేదర్‌బస్తీలోని పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో నిర్వహించే మేడే వేడుకలను జయప్రదం చేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ లేబర్ పార్టీ కార్మికుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అన్ని కార్మిక వర్గాల వారు మేడే వేడుకల్లో పాల్గొనాలని ఈ సందర్భంగాఆయన కోరారు. సమావేశంలో పార్టీ గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు గాజుల రమేష్ తదిరులున్నారు.

# ధాన్యం కొనుగోళ్లపై బహిరంగ చర్చకు సిద్ధమా ?



*కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:*

**మొదటిపేజి తరువాయి :** కానీ రాష్ట్ర ప్రభుత్వ పౌరసరఫరాల శాఖ అధికారిక వెబ్సైట్ వివరాల ప్రకారం తేదీ 27 ఏప్రిల్ 2023 నాటికి రాష్ట్రవ్యాప్తంగా కేవలం 4 లక్షల 81వేల 44 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు జరిగిందని, అందులో 11 జిల్లాలో ఇప్పటివరకు ఒక్క ధాన్యపు గింజ కొనుగోలు జరగలేదని, ఆరు జిల్లాల్లో 1 మెట్రిక్ టన్నులలోపు ఎనిమిది జిల్లాల్లో 2000 మెట్రిక్ టన్నుల లోపు మిగతా ఏడు జిల్లాల్లో నిజామాబాద్ 1 లక్షా 50 వేల 016 మెట్రిక్ టన్నులు, కామిరెడ్డి 26,042 మెట్రిక్ టన్నులు, జనగాం 3693 మెట్రిక్ టన్నులు, ఖమ్మం 8198 మెట్రిక్ టన్నులు, నల్గొండ 1,59,040 మెట్రిక్ టన్నులు, సూర్యాపేట 52,702 మెట్రిక్ టన్నులు, వనపర్తి 14,816 మెట్రిక్ టన్నులు, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ జిల్లాలో కేవలం 2,267 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు జరిగిందని స్పష్టమవుతుంది. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొను గోలులో జాప్యం చేయడం వలన ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, చేయవలసిన ఏర్పాట్ల విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమవడం వలన అకాల వర్షాలతో రోడ్లపై కుప్పలుగా పోసిన ధాన్యం వర్షం నీటిలో కొట్టుకుపోయి రైతులు అకాల వర్షాలతో రోడ్లపై కుప్పలుగా పోసిన ధాన్యం వర్షం నీటిలో కొట్టుకుపోయి రైతులు లబోదిబోమంటున్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో రోడ్లపై పోసిన వరి ధాన్యం ఇందుకు నిదర్శనం, ఈ పరిస్థితుల్లో రైతులను కదిలిస్తే కన్నీరు పెడు తున్నారు.ఇప్పటికైనా బాధ్యత గల మంత్రి పధవిలో ఉంటూ ధాన్యం కొనుగోలు విషయంలో అవస్తవాలను చెబుతూ అటు రైతులను ఇటు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం మానుకొని, వడగండ్ల వానలతో నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేలు పరిహారం అందించడం తోపాటు, కనీసం మద్దతు ధరతో పాటు తడిసిన ధాన్యం కొనుగోలు చేసి ప్రభు త్వం, పౌరసరఫరాల శాఖ మంత్రి రైతుల పట్ల తమకున్న చిత్తశుద్ధిని నిరూపించుకోవలని తెలియజేస్తున్నాము.

## కడెం నుంచి హైదరాబాద్‌కు సూపర్‌లగ్జరీ బస్సు ప్రారంభం

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో కడెం నుంచి హైదరాబాద్‌కు సూపర్‌లగ్జరీ బస్సు ప్రారంభిస్తున్నట్లు డిపో మేనేజర్ సాయన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతకుముందు కడెం నుంచి హైదరాబాద్‌కు ఎక్స్‌ప్రెస్ బస్సు నడుస్తుండేదని, ప్రయాణీకుల కోరిక మేరకు సూపర్‌లగ్జరీ బస్సు ఆదివారం నుంచి ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈ బస్సు ప్రతీరోజు రాత్రి 8.30 గంటలకు కడెం నుంచి రాత్రి 9 గంటల వరకు, ఖానాపూర్ నుంచి హైదరాబాద్‌కు బయలు దేరుతుందని, ప్రతీరోజు రాత్రి 10.15 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి ఉదయం 4 గంటలకు, ఖానాపూర్ ఉదయం 5 గంటలకు కడెం చేరుకుంటుందని ఆయన తెలిపారు. ఈ సౌకర్యాన్ని ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని, సంస్థ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

## నూతన సచివాలయంలోని తన చాంబర్లో ప్రత్యేక పూజలు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



నూతన సచివాలయం ఛాంబర్‌లో ఎస్సీ అభివృద్ధి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పూజలు వేదమంత్రోచ్చరణలు నిర్వహించి మంత్రి కొప్పులను ఆశీర్వదించిన అర్చకులు,ఎస్సీ సబ్ ప్లాన్ ఫైల్‌పై మొదటి సంతకం చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్.రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ నూతన సచివాలయంలో తన ఛాంబర్‌లో సతీమణి స్నేహలత,కూతురు నందిని,అల్లుడు అనిల్ కుమార్,మనవడు భవానీ నిశ్చల్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జగిత్యాల జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,ఎంపి వెంకటేష్‌నేత,ఎమ్మెల్సీ ఎల్.రమణ,పెద్దపెల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధుకర్,రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా, ఉమ్మడి కరీంనగర్ డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,రామగుండం మేయర్ అనిల్,జగిత్యాల పెద్దపల్లి జిల్లాల గ్రంథాలయ సంస్థల చైర్మన్లు చంద్రశేఖర్‌గౌడ్,రఘువీర్‌సింగ్,రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు ఒరుగంటి రమణరావు,జెడ్పిటిసిలు బాధినేని రాజేంధర్,రాజేంధర్‌రావు,ధర్మారం మండలం నందిమేడారం ప్యాక్స్ చైర్మన్ బలరాం,జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ మకరంద్,ఎస్సీ అభివృద్ధి ,మైనార్టీ,దివ్యాంగుల శాఖ అధికారులు,సిబ్బంది,జగిత్యాల,పెద్దపల్లి జిల్లాలకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


## ప్రశాంతంగా ముగిసిన కానిస్టేబుల్ అభ్యర్థుల రాతపరీక్ష

*కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:*

పోలీస్ శాఖలోని వివిధ విభాగాల్లో స్టైఫండరీ క్యాడెట్ ట్రైనీ కానిస్టేబుల్(సివిల్/ ఎ.ఆర్/ టిఎస్ఎస్‌పి/ ఎస్‌పిఎఫ్/ ఎస్ఏఆర్, సిపిఎల్/ ఎస్ఎఫ్ఓ) అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా ఆదివారం జరిగిన రాత పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది. 14,188 మంది అభ్యర్థులకు గాను 14,020 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. 168 మంది గైర్హాజర్ అయ్యారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు ఎస్ఆర్ఆర్ డిగ్రీ, పిజి కళాశాల, వివేకానంద ఇంజనీరింగ్ కళాశాల, తిమ్మాపూర్ మండలం రామకృష్ణాపూర్ కాలనీలో గల వాగేశ్వరి, నుస్తులాపూర్‌లోని జ్యోతిష్మతి, శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలను పరిశీలించారు. పరీక్షల సందర్భంగా ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలుగకుండా పటిష్ట క్రమబద్ధీకరణ చర్యలు తీసుకున్నారు. పరీక్ష ముగిసేంతవరకు జిరాక్స్ సెంటర్లను మూసిఉంచారు.

## ధాన్యం కేంద్రాలలో రైతులు అష్ట కష్టాలు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లాలో 18 మండలాలతో పాటు క్రొత్తగా ఏర్పడ్డ మరో రెండు మండలాల్లో వరి పంట ఎక్కువగా సాగు చేశారు.జిల్లాలో సాగు నీరు ఎక్కువ ఉండటంతో జిల్లాలో 3 లక్షల ఎకరాల పైన వరిపంట సాగు చేశారు.కాగా ఈ యాసంగిలో వరి పంట అగ్గితెగులు, మొగిపురుగు, మెడవిరుపు తదితర రోగాలు రావడంతో రైతులు అనేక రకాల మందులు పిచికారి చేసి కొంత మేరకు వరి పంట పండిచుకున్నారు. కాగా 25 రోజుల క్రితమే రైతులు దాన్యం విక్రయాలకై ధాన్యం కోనుగోలు కేంద్రాలలో తీసుకచ్చి పోసి ఉంచినారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ యాష్మిన్ భాష మార్చి నెల 31 న అధికారులతో కలెక్టరెట్ సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేసి వరి ధాన్యం త్వరగా ప్రారంభించాలని అదేశించారు. అలాగే జిల్లాలో 2022, 2023 సంవత్సరంలో 118040 హెక్టార్లలో వరి సాగు జరిగిందని 531510ఎంటిఎస్ ల వరి ధాన్యం కొనుగోలు కై ప్రణళిక సిద్దం చేయాలని ధర గ్రేడ్ ఎ 2060 రూాలు, కామన్ ధరల 2040 ఉండాలన్నారు. ఐకెపి ద్వారా 144, పిఏసిఎస్ ద్వారా 275 మొత్తం 419 కేంద్రాలు త్వరగా ఏర్పాటు చేయాలని అదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో 2 ప్యాడి క్లీనింగ్ మెషిన్స్ అందు బాటులో ఉంచాలని, టోకెన్ పద్దతి పాటించాలని రైతులకు సరిపడు టార్పాలిన్ కవర్స్ అందుబాటులో ఉంచాలని ఏరోజుకు అరోజు ఎప్ఏక్యూ చెక్ చేసి రికార్డు చేయాలని అదేశించారు. కేంద్రాలలో ధాన్యం అధిక తూకం వేయరాదని కేవలం బస్తాకు 40.650 కేజీలు తూకం వేయాలని కేంద్రాలలో ట్యాబ్‌లను కొనుగోలు చేయాలని అలాగే కేంద్రాలలో మౌలిక వసతులైన నీడ, మంచినీరు, తాత్కాలిక టాయిలెట్స్ సమకూర్చాలని, విద్యుత్ కనెక్షన్ అన్ లైన్ వసతి ఉండాలని ప్రతి ఒక్క అధికారి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. రైస్ మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు ఎవరైన ఫేక్ ట్రాక్ చిట్ ద్వారా అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాగా ఇప్పటి వరకు జిల్లాలో ఐకేసి ద్వారా 145 కేంద్రాలు వారం రోజుల క్రితం ప్రారంభించి 11 వేల క్వీంటళ్ల ధాన్యం కోనుగోలు చేసినట్లు సంబందిత సిబ్బంది తెలిపారు. అలాగే పిఏసిఏస్ ద్వారా ఇప్పటికి 266 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. మరో రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలు సోమవారం ప్రారంభించనున్నారు. వర్షాలు కురువడంతో కళ్లాలో పోసిన ధాన్యం తడిసి మ్యాచుర్ రావడం లేదు. 17 శాతం మ్యాచుర్ వస్తేనే ధాన్యం కొనుగోలు చేయడానికి వీలుంది. కాగా వారం క్రితం ధాన్యం కొనుగోల కేంద్రాలు ప్రారంభించడంతో అకాల వర్షాలతో రైతులకు తీవ్ర నష్టం జరిగింది. కాగా ఇప్పటికి ధాన్యం కేంద్రాలలో రైతులకు టోకెన్‌లు ఇవ్వడంలేదని, ప్యాడి క్లీనింగ్ మిషన్లు అందుబాటులో లేవని అసలు టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచడం లేదని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

## 100వ ఎపిసోడ్ పూర్తిచేసుకున్న మన్‌కీ బాత్ కార్యక్రమం

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



భారత ప్రధాని నరేంద్రమోడీ మన్‌కీ బాత్ 100వ ఎపిసాడ్ కార్యక్రమాన్ని ఖానాపూర్‌లోని విద్యానగర్‌కు చెందిన పొద్దుటూరి గోపాల్‌రెడ్డి నివాసంలో బీజేపీ నాయకులతో కలిసి ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అయిన భుక్యజానుభాయి రమేష్ కార్యక్రమాన్ని వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా జానుభాయి మాట్లాడుతూ మన్ కీ బాత్ కార్యక్రమంతో దేశ నలుమూలల ప్రజలతో భారత ప్రధాని నరేంద్రమోడీ నేరుగా మమేకం అవుతూ,100 ఎపిసాడ్‌లనఉ పూర్తి చేశారన్నారు. ప్రతీ బీజేపీ కార్యకర్త నియోజకవర్గంలోని ప్రజలందరికీ మోడీ 100వ మన్ కీ బాత్ కార్యక్రమ మాటలు చేరువ అయ్యేలా చూడాలన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జానుభాయ్ రమేష్‌తోపాటు అసెంబ్లీ కన్వీనర్ పడాల రాజశేఖర్, బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోరికలు తీర్చే కొంగుబంగారం మహాలక్ష్మి అమ్మవారు

### - బంగల్‌పేట్ మహాలక్ష్మి ఆలయంలో భక్తుల ప్రత్యేక పూజలు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట్ మహాలక్ష్మి ఆలయంలో ఆదివారం రోజు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా నిర్మించిన మహాలక్ష్మి ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. ప్రతీ ఆదివారం ఆలయంలో భక్తుల సందడి కనిపిస్తుంది. ఆలయ పూజారులు వచ్చిన భక్తులచే ప్రత్యేక పూజలు నిర్వహింపచేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. నిర్మల్ నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి సైతం భక్తులు పెద్ద సంఖ్యలో ఇక్కడికి తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. ఇక్కడి మహాలక్ష్మి అమ్మవారు కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా నిలవడంతో భక్తుల సంఖ్య మరింత పెరుగుతూ వస్తుంది.

# చందుర్తిలో కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శుల సమ్మె

**చందుర్తి, ప్రభాతవార్త :**



కోరుతూ చందుర్తి మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు ఆదివారం నిరవధిక సమ్మె చేపట్టారు. మండల పరిషత్ కార్యాలయం ముందు చందుర్తి, రుద్రంగి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మె చేపట్టారు. తమను రెగ్యూలర్ చేయడంతో పాటు నాలుగు సంవత్సరాల సర్వీసును ఉతమ ఉద్యోగాలను రెగ్యూలర్ చేయాలని కలపాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి సందీప్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు సీనియర్ పంచాయతీ కార్యదర్శులు మద్దతు తెలిపారు. ఈ సమ్మెలో రుద్రంగి మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, చందుర్తి రుద్రంగి మండలాల కార్యదర్శులు పాల్గొన్నారు. ఆదివారంతో సమ్మె మూడవ రోజుకు చేరింది. పంచాయతీ కార్యదర్శుల సమ్మెతో గ్రామపంచాయతీలో కార్యక్రమాలు స్తంభించాయి.

## బండపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**చందుర్తి, ప్రభాతవార్త:**



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో సనుగుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఉపసర్పంచ్ గడ్డం శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ జలగం కిషన్‌రావు, డైరెక్టర్ తిరుపతిరెడ్డి, నాయకులు న్యాత జార్జ్, ఏనుగుల లచ్చిరెడ్డి, మామిడి రాములు, జలపతిరెడ్డి, సింగిల్విండో సిఈవో శ్రీవర్ధన్ రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**



గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోత్సవాలతో పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణం జరిపించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని కట్న కానుకలు సమర్పించారు. కళ్యాణ మహోత్సవంలో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్శ హన్మాండ్లు, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈరబోయిన రమేష్‌లతో పాటు పలువురు నాయకులు ముదిరాజ్ సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## ఘనంగా వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**



పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకాపరమేశ్వరి మాత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం వాసవి కన్యకపరమేశ్వరి జయంతి సందర్భంగా వైశ్యభవన్‌లో ఉదయం 8గంటల నుండి 10గంటల వరకు శతకలశ పూజ, అభిషేకం, శ్రీ చక్ర చతుష్షష్టి ఉపచరణ పూజ నిర్వహించారు. 10.30గంటల నుండి 11.30నిమిషాల వరకు పుష్పర్చన, కుంకుమార్చన, మంగళ హారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వితరణ, 12.గంటలకు మహా ప్రసాదం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 7.30 నిమిషాలకు శోభ యత్రను ఘనంగా నిర్వహించారు. సుహసినులు మంగళ హరతులతో, కోలహటలతో శోభయత్రను వైశ్యభవన్ నుండి పెద్దబజార్, వెంకటేశ్వర ఆలయం, గాంధిచౌక్, అంబేద్కర్ చౌక్ మీదుగా వైశ్యభవన్ వరకు యాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాజురి వాసుదేవరాయులు, వైశ్యభవన్ సంఘం అధ్యక్షుడు కటుకం సత్తయ్య, మహిళ అధ్యక్షురాలు వాణి, అంజలి, భారతి, రాణి, పుష్పలత, శారద, లక్ష్మి, భవ్యశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ వేతన సాధనకు తరలిన రేషన్ డీలర్లు

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**



రేషన్ డీలర్లకు గౌరవ వేతనం కల్పించాలని కోరుతూ గంభీరావుపేట మండల రేషన్ డీలర్లు ఆదివారం కరీంనగర్‌కు తరలివెళ్లారు. గౌరవ వేతన సాధనకై ఉమ్మడి జిల్లా కేంద్రంలో తలపెట్టిన సాధనసభకు మండలానికి చెందిన 25 మంది రేషన్ డీలర్లు తరలివెళ్లారు. గౌరవ వేతనం కల్పించాలని అదేవిధంగా రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉమ్మడి జిల్లా కేంద్రంలో గౌరవ వేతన సభ నిర్వహించినట్లు మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు పురం రాజేశ్వరరావు తెలిపారు. మండలానికి చెందిన రేషన్ డీలర్లు బాలకిషన్, లక్కిరెడ్డి, కృష్ణారెడ్డి, చిట్టంపల్లి అంజయ్య, మల్లవ్వ, గోపాల్ ఎల్లయ్య, సికిందర్‌లతో పాటు పలువురు రేషన్ డీలర్లు తరలివెళ్లిన వారిలో పాల్గొన్నారు.

## ఇల్లందకుంటలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రభాతవార్త, ఇల్లందకుంట:**



ఇల్లందకుంట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 37 సంవత్సరాల క్రితం కలిసి చదివిన 1985-86 పదవ తరగతి బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు 50 మంది ఒకేచోట ఇల్లందకుంట పాఠశాల ఆవరణలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలో చదివిన రోజులలోని తీపి జ్ఞాపకాలను, ఆడిన ఆటలను పాడిన పాటలను, ఉపాధ్యాయులతో తిన్న దెబ్బలు, చిలిపి పనులు, పోటీ చదువుల గుర్తి నెమరువేసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న తమ గురువులు కొమ్మర దేవేందర్ రెడ్డి, సుఖదేవ్, రామాచార్యులు, విద్యాసాగర్ రెడ్డి లను శాలువా మెమెంటోతో ఘనంగా సత్కరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు గురువులు మాకు నేర్పిన క్రమశిక్షణ ఈనాడు మేము ఉన్నత హోదాలో ఉండుటకు దోహద పడిందన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న గురువులు ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన పూర్వవిద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సధాకర్‌రెడ్డి, పైడిపల్లి చంద్రమోహన్, దార గట్టు స్వామి, వీరస్వామి, రావుల రాజేశం, సామ్మూల్, అరుణ, శారద, వరూధిని, పద్మారాణి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుతో గొర్ల కాపరి మృతి

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామానికి చెందిన జంగం కొమురయ్య అనే గొర్ల కాపరి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం ఆకాల వర్షానికి గొర్ల మేపడానికి వెళ్లిన కొమురయ్య పిడుగుపాటుతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఇంటిపెద్ద మృతి చెందడంతో ఆ కుటుంబం వీధిన పడిందని గ్రామ ప్రజలు అనుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## రైతుల శ్రేయస్సు కోసం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు

**చందుర్తి, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాట్లు చేస్తున్నట్లు రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగుల జమున, ఉపసర్పంచ్ పర్శరాములు, ప్యాక్స్ డైరెక్టర్లు నగరం శోభా శంకర్, రవి, వార్డు సభ్యులు దువ్వ నాగవ్వ, లక్ష్మీరాజం, దావ రమేష్ , బోడపట్ల కుంటయ్య, ఎల్ల విజయ, నాయకులు మోత్కుపల్లి జలంధర్, దేశమేని శ్రీనివాస్, ఆవారి మనోహర్, పల్లికొండ శ్రీనివాస్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల స్వైర విహారం

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**



గంభీరావుపేట మండలం మల్లుపల్లి నాగంపేట సముద్రలింగాపూర్ గ్రామల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గుంపులు గుంపులుగా కుక్కలు దారి వెంబడి పరిగెత్తడంతో ప్రజలు బెంబెలెత్తుతున్నారు. కాలినడకన వెళ్లే ప్రజలను మరియు ద్విచక్ర వాహనాలపై వెళ్లే వ్యక్తులను కుక్కలు వెంబడించడంతో ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వీధి కుక్కల విహారంతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు. కుక్కల బెడద నుండి రక్షించాలనిపలుమార్లు విన్నవించినా తమకేమీ పట్టనట్లుగా ఆయా గ్రామపంచాయతీ పాలకవర్గం వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. తక్షణం గ్రామంలో నెలకొన్న వీధి కుక్కల బెడద నుండి రక్షించాలని ప్రాంత ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**వేములవాడ, ప్రభాతవార్త :**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు వేకువ జామునే పవిత్ర పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం స్వామివారి దర్శనార్థం క్యూలైన్లలో వేచి ఉన్నారు. భక్తులు స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కుతో పాటు ఇతర ప్రత్యేక పూజలు జరిపారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణంలో సందడి నెలకొంది.

## బొడ్రాయి పండగకు ఎంపి రవిచంద్ర విరాళం

**ఇనుగుర్తి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

మండలంలోని కోమటిపెల్లి బొడ్రాయి పండగకు ఎంపి వద్దిరాజు యరవిచంద్ర రూ. 5లక్షల విరాళం అందచేసినట్లు ఆగ్రామ సర్పంచ్ నీలం యాకయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దెల భిక్షపతి, రామచంద్రు, రణధీర్, మూర్తి, యాక సాయిలు, వెంకన్న, కోంరయ్య, బ్రహ్మం, నాగయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ కార్యక్రమం దేశ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చింది

- ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



- మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులతో కలిసి వీక్షిస్తున్న మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆదివారం వీక్షించారు. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మన్ కీ బాత్ కేవలం కార్యక్రమం కాదని, దేశ ప్రజలందరూ ఆలోచించే బృహత్తర కార్యమని అన్నారు. ఇన్ని రోజుల మన్ కీ బాత్ కార్యక్రమం ఓ ఆధ్యాత్మిక యాత్ర అని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన బృహత్తర కార్యక్రమాల్లో బేటీ బచావో, బేటీ పడావో, స్వచ్ఛ భారత్ అభియాన్, ఆజాద్ కా అమృత్ మహోత్సవ్, ఇలా ఏ కార్యక్రమమైనా మన్ కీ బాత్‌తో ముడిపడి ఉందన్నారు. ఈ మన్ కీ బాత్ కార్య క్రమం ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చింద న్నారు. సెల్పీ విత్ డాటర్ అనే ఇనిషియేటివ్‌కి కూడా భారీ స్పందన వచ్చిందని గుర్తుచేశారు. దేశ ప్రజ లందరికి కనెక్ట్ అవ్వడానికి మన్‌కీ బాత్ ఓ వేదికల ఉపయోగ పడుతుంద న్నారు. అందుకే దేశమంతి మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్‌ని పండుగలా జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్‌రెడ్డి వెంట బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# లో లెవల్ వంతెనతో తప్పని తప్పలు

**-పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**

-ఇబ్బందుల్లో గ్రామస్తులు

**బోథ్, ప్రభాతవార్త:** యేళ్ల గడుస్తున్న దశ మారని లోలెవల్ వంతెనతో తిప్పలు తప్పడం లేదని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఈ లోలెవల్ బ్రిడ్జిలు ఉన్న గ్రామస్తులకు ప్రాణపాయం పొంచి ఉంది. వాగుల మధ్య నుంచి ఈ లోలెవల్ బ్రిడ్జిలు నిర్మించడం



వల్ల వర్షాకాలం వచ్చిందంటే వరద నీరుతో వాగులు నిండుగా బ్రిడ్జిపై నుంచి ప్రవహిస్తూ ఉంటుంది. దీంతో వారి సొంత గ్రామాలకు చేరుకోవాలంటే ప్రవహిస్తున్న వరద నీటిని దాటిపోవాల్సిందే. తమ గూటికి చేరాలంటే గ్రామస్తులు ప్రాణాలకు తెగించి వాగులు దాటాల్సిందే కొన్ని కొన్ని సందర్భాల్లో వరద నీటి ప్రవాహానికి బలైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. మండల కేంద్రంలోని ఆయా గ్రామాల్లో నాలుగు లోలెవల్ బ్రిడ్జిలు ఉన్నాయి. ముఖ్యంగా నక్కలవాడ గ్రామ పంచాయతీ ప్రధాన రహదారి బ్రిడ్జి పై నుంచి ఉంది. గ్రామ పంచాయతీ అనుకొని మూడు ఆదివాసీగూడలు, లక్ష్మీపూర్ రేండ్లపల్లి కొత్తగూడ గ్రామాలు ఉన్నాయి. ఇందులో 750 మంది ఓటర్లు ఉన్నారు. ఈగ్రామాలపై నుంచి పార్డి, చింతల్‌బోరి, సోనాల వైపు రహదారి ఉంది. ఈగ్రామాలకు చెందిన ప్రజలు ఈ మలుపు మార్గం గుండానే రాకపోకలు నిత్యం కొనసాగిస్తూ ఉంటారు. అయితే వేసవి, శీతాకాలంలో గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. వర్షాకాలం వచ్చిందంటే గ్రామస్తులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఎక్కడి వారు అక్కడే ఉండిపోవాల్సిందే. కొందరూ కొన్ని సంవత్సరాల క్రితం ప్రవా హనంలో కొట్టుకు పోవడం కూడా జరిగాయి. ఈవిషయం పలుమార్లు నాయకులకు, అధికారులకు వినతి పత్రాలు అందించడం కూడా జరిగింది. కానీ ఏ ఒక్క నాయకుడు అధికారులు ఇప్పటి వరకు



ఆయా గ్రామాల్లో నివసిస్తున్న ఆదివాసులను పట్టించుకున్న దాఖలు లేవు. ఇది ఇలా ఉంటే ధన్నూర్, కరత్వాడ, బోథ్, కంద్రవాగు లోలెవల్ బ్రిడ్జిలు కూడా ఇలాంటివే రెండు సంవత్సరాల క్రితం కురిసిన వర్షానికి ధన్నూర్ బ్రిడ్జి పై నుంచి వరద నీరు ప్రవహించడం జరిగింది. దీంతో గ్రామ స్తులు రాకపోకలు ఎక్కడెక్కడ నిలిచి పోయాయి. ఈవిషయం తెలుసుకున్న పోలీసు సిబ్బంది వంతెనపై నుంచి తాడు సాయంతో గ్రామస్తులను వారి గమ్యాలకు చేరేలా చూశారు. ఇటీవలే కంద్రవాగు, నక్కలవాడ లోలెవల్ బ్రిడ్జిలను తొలగించి గ్రామాలకు శాశ్వత మార్గం చూపాలని కలెక్టర్ నాయకుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింఇ. ఈ గ్రామస్తుల సమస్యలు నాయకులు, అధికారులు ఒక కొలిక్కి తీసుకు వస్తారో లేదో వెచి చూడాల్సిందే.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహావిష్కరణ

సిర్పూర్(టి),ప్రభాతవార్త :



సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని ఆదివారం రోజున ఛత్రపతి శివాజీ మహ రాజ్ విగ్రహాన్ని హను మాన్ నగర్‌లో ఆవిష్క రించారు. చత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహా విష్కరణ సందర్బంగా పోలీస్ స్టేషన్ నుండి హనుమాన్ నగర్ వరకు నిర్వహించిన శోభ యాత్రలో యువతీ యువకులు మహిళా మణులు, పెద్దలు,ప్రజా ప్రతి నిదులు ఛత్రపతి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ వెనుకబడిన కమీషన్ చైర్మన్ హన్సరాజ్ గంగారాం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ శివాజీ అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. శివాజీ మహరాజ్ విగ్రహం శోభయాత్రలో పాల్గొన్న పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ శివాజీ సమాజన స్థాపన కోసం చేసిన కృషిని ఎన్నటికి మరువ రానిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి హరీష్‌బాబు, జిల్లా అద్యక్షుడు జయరాం, బొట్పల్లి మండల అధ్యక్షుడు చనకపురి శంకర్, ఉపాధ్యాక్షుడు శ్యామ్‌రావు కిర్మారే, ఎల్ములి శంకర్, బొట్పల్లి మోహన్, చాప్లె సత్తన్న, ఎలుముల కిషోర్, బోర్‌కుట్ మోహన్, తిరుపతి, చౌదరి భగవాన్ బోయర్ దోవాజి, బోట్పల్లి రాజేందర్, చౌదరి ప్రకాష్, చౌదరి తిరుపతి, చంద్రి సంతోష్, భీమన్‌కార్ తిరుపతి, పాల్గొన్నారు.

## క్రీడల నిర్వహణకు సింగరేణి ప్రోత్సాహం

-మందమర్రి ఏరియా జియం మోహన్ రెడ్డి

బెల్లంపల్లి, ప్రభాతవార్త

సింగరేణి ప్రాంతంలో క్రీడా పోటీల నిర్వహణకు సింగరేణి యాజమాన్యం అన్ని విధాల సహకరిస్తుందని మందమర్రి ఏరియా జియం మోహన్ రెడ్డి అన్నారు. దివంగత సీనియర్ జిల్లా క్రికెట్ క్రీడాకారుడు న్యాయవాది లగిశెట్టి శ్రీనివాస్ స్మారకర్థం బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి ఏంసి నెంబర్ 2 క్రీడ మైదానంలో ఆదివారం ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి సింగరేణి లెజెండ్ వెటరన్ క్రికెట్ పోటీలను జియం ప్రారంభించి మాట్లాడారు. బెల్లంపల్లి పట్టణం అంటేనే సింగరేణి క్రీడాకారులకు పుట్టిన ఇల్లు అని తెలిపారు. సింగరేణిలో పనిచేసే పదవీ విరమణ పొందిన ఉద్యోగుల క్రీడాకారులను ప్రోత్సాహించేందుకు బెల్లంపల్లిలో పెద్ద ఎత్తున క్రికెట్ పోటీలు నిర్వహించిన తన వంతు సహకారం అందిస్తానని జియం ప్రకటించారు. క్రికెట్ పోటీల్లో నల్గొండ-బెల్లంపల్లి సోని టీం కు మధ్య జరిగిన ఆటలో బెల్లంపల్లి సోని జట్టు ట్రోఫి గెల్చుకుంది. సోని టీంకు రిటైర్డ్ సిబిసిఐడి అడిషనల్ ఎస్పీ పులియాల రవికుమార్ ట్రోఫిని అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ బెల్లంపల్లిలో క్రీడల నిర్వహణ క్రీడాకారుల మనుగడకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. క్రికెట్ ఆడేందుకు వచ్చిన రిటైర్డ్ సింగరేణి అధికారులకు బెల్లంపల్లిలో సింగరేణి సంస్థ గెస్ట్‌హూస్‌లో కనీస సౌకర్యాలు కల్పించకపోవడం బాధ కల్గిస్తుందని పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం గెస్ట్‌హూస్‌ను అభివృద్ది పరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోటీల ఆర్గనైజర్‌లు కలీంపాష, సంపత్‌రెడ్డి, సింగరేణి రిటైర్డ్ జనరల్ మేనేజర్లు హస్సన్ అబ్బాస్, సూర్యదాస్, రిటైర్డ్ డివైజిఎం పర్సనల్ మేనేజర్ జూపాక కిరణ్ కుమార్, సీనియర్ పర్సనల్ మేనేజర్ రామకృష్ణ అలియాస్ చిరజివి, సింగరేణి క్రికెట్ క్రీడాకారులు తోట పోషన్న, డగ్లస్ విన్సెంట్, సలీం, జాడి శేఖర్, ఆర్.తిరుపతి రెడ్డి, దిలీప్ కుమార్, సోని, పెద్ద సంఖ్యలో క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థుల కోసం నిర్వహిస్తున్నటువంటి వేసవికాల శిక్షణ శిభిరం ఏర్పాటు పనులను ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేంధర్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో విద్యార్థులకోసం పట్టణంలో శిక్షణ శిభిరాలను ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్నారని అన్నారు. ఈ క్రీడలకు ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యాంనాయక్ హాజరై క్రీడలను ప్రారంభిస్తారని, విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థుల తల్లితండ్రులు శిక్షణ శిభిరాలకు పిల్లలను పంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ అబ్దుల్ ఖలీల్, మున్సిపల్ కమీషనర్ రత్నాకర్‌రావు, పిఈటిలు ఇమ్రాన్, క్రాంతి, అజీం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం ప్రారంభోత్సవంలో ముధోల్ ఎమ్మెల్యే

ముధోల్, ప్రభాతవార్త :



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర నూతన సచివాలయం ప్రారంభోత్సవంలో ఆదివారం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఛాంబర్ ప్రారంభం సందర్భంగా ముధోల్ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సచివాలయంలో మంత్రికి తొలి విన్నపాన్ని అందించారు. కుభీర్ మండలం పార్డి(కె) గ్రామంలోని రాజరాజేశ్వర దేవాలయ కళ్యాణ మండపాన్ని మంజూరు చేయాలని విన్నవించగా మంత్రి సానుకూలంగా స్పందించి మంజూరు కొరకు ఫైల్‌పై ప్రాసెస్ చేయాలని అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. దీంతో ఎమ్మెల్యే మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## గుడిపేట్‌లోనే మెడికల్ కాలేజ్ మంజూరు

హాజీపూర్, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడిపేటలోనే మెడికల్ కాలేజ్ భవన నిర్మాణం జరగనుంది ఈ మేరకు శనివారం ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. గుడిపేట శివారులోని 294,300 సర్వే నెంబర్లలో సుమారు 32 ఎకారల్లో స్థలాన్ని కేటాయిస్తున్నట్లు పేర్కొంది. భవనానికి స్థలం కేటాయిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించడంతో గుడిపేటలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున బాణాసంచా కాల్సి మిఠాయిలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ గుడిపేటలోనే అన్ని విధాలుగా మెడికల్ కళాశాల అనువుగా ఉంటుందని ఎమ్మెల్యే దివాకర్ రావు సిఎం కేసిఆర్, మంత్రులు కేటిఆర్, హరిష్ రావు దృష్టికి తీసుకువెళ్లడంతో సానుకూలంగా స్పందించి మంజూరు చేసినట్లు తెలిపారు. తహసిల్దార్ రాజలింగు ఆధ్వర్యంలో మండల సర్వేయర్ మధుకర్, గిర్దవర్ లావణ్య స్థలం అప్పగింతపై తయారు చేసిన జిమ్మా పత్రికను మెడికల్ కళావాల ప్రిన్సిపాల్‌కు అందజేశారని పేర్కొన్నారు. అనంతరం మండల వాసులు ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. సంబరాల్లో ఎంపీపీ మందపల్లి స్వర్ణలత-శ్రీనివాస్, వైస్ ఎంపీపీ బేతు రమాదేవి,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మొగిళి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ సందెల వెంకటేష్, నాయకులు మందపల్లి శ్రీనివాస్, లగిశెట్టి రాజన్న, దొమ్మటి లచ్చన్న, కారుకూరి చంద్రమౌళి, జీవన్ రావు, దొమ్మటి బాపు, బేర పాశం, మట్టపల్లి సత్యనారాయణ, కొట్టె మహేందర్, గోళ్ల శ్రీనివాస్, అనే మల్లేశ్ పాల్గొన్నారు.